# సాగనంపుడు



**భాగవతుల గాయత్రి**

"మమ్మీ ... రేష్మాకి మమ్మీ ఆయా" కేక వేశాడు హాల్లోంచి సుధీర్.

"ఆయియే... సుష్మాజీ... ఆయియె..." అంటూ చెయ్యి తుడుచుకుంటూ వంట గది లోంచి వచ్చిన సుశీల ఆమెను లోనకాహ్వానించి కూర్చోపెట్టింది.

"ఏమ్మి సేస్తుంట్రటి ?..." యాసగా తెలుగు ఉఛ్ఛరిస్తూ వంట గదిలోకి తొంగి చూసింది సుష్మాశర్మ.

"ఏమీ లేదు... ఈ రోజు సుధీర్ యింటర్వ్యూ కని బొంబే వెళ్ళాలి కదా! అందుకని యిడ్లీ చేస్తున్నాను—" అంది సుశీల.

"అఛ్ఛా !..." అంది సుష్మా. ఆ పైన సంభాషణ ప్రాంతీయ భాషైన హిందీలోనే సాగింది.

ఆ యిద్దరి స్త్రీలకు సుమారు నలభై అయిదు సంవత్సరాలకు అటూ యిటూగా వుంటుంది. కాని, సుశీల అనబడే ఆమె నురి అయిదేళ్ళు పెద్దదాని లాగాను, సుష్మా 'శర్మ' అనబడే స్త్రీ మరి పదేళ్ళు చిన్నదాని లాగనూ కనబడుతారు. వారి భర్తలు గత పాతికేళ్ళుగా ఒకే ఫర్మ్‌లో బాధ్యతగల పెద్ద ఉద్యోగాల్లో ఉన్నవారే. సుశీలకు సుధీర్ ఒక్కడే కొడుకు. సుష్మకు ఇద్దరు... అమ్మాయి రేష్మా, అబ్బాయి బాబీ పదేళ్ళవాడు. మోహన్‌శర్మ అచ్చమయిన తెలుగువాడు. బెనారస్‌లో చదువుకునేటప్పుడు పంజాబీ సుష్మను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. వారి వివాహం యిరు కుటుంబాల వారికీ అంత ఆమోదయోగ్యం కాకపోవడంతో వారికి బంధు ప్రేమలు లేవు. వున్నదల్లా మిత్రులే. ఇరువురూ ముచ్చటయిన జంట... ఆదర్శదంపతులనీ... అధునాతన భావాలు కలిగి పరస్పర అవగాహన కలిగి కాపురంచేస్తున్నారని మిత్రులందరి అభిప్రాయం.

"నేనిక వెళతాను. రాత్రికి బాదంఖీర్ చెయ్యమని రేష్మా గొడవచేస్తోంది. వాళ్లడాడీ 'సన్‌డే' కదా సరోతాల్లాం మటర్ పనీర్ చెయ్యమని చెప్పి వెళ్లేరు. నే వెళ్లి వాటి ప్రయత్నం చూడాలికదా. ఎంత 'కుక్' వున్నా మనం చూడకపోతే వాళ్ళు సరిగ్గా చెయ్యరు" అంటూ లేచింది.

'కూర్చోండి, రెండు ఇడ్లీలు తిని వెళ్ళవచ్చు' అంది సుశీల ఆప్యాయంగా.

"నో థాంక్స్. మీరు ఆ ఇడ్లీలకు రుబ్బి అంత శ్రమపడి మళ్లీ చెట్నీచేసి—బాప్‌రే ! నేనైతే చెయ్యాలేను, తినాలేను." అంది గల గల నవ్వుతూ పెద్ద జోక్ చేసినట్టు.

సుశీలమొహం చిన్నబుచ్చుకొంది. బలవంతం మీద 'టీ' తాగి వెళ్లింది సుష్మ. ఆవిడని సాగనంపి తిరిగి పనిలో పడుతూ అనుకొంది సుశీల— 'ఈవిడెప్పుడూ యింతే. అంతా నూకిరాలు— పాపం ఆ శర్మకి పెడితే కళ్ళకద్దుకు తినేవాడు... ఏంచేస్తాంలే, చేసుకున్నవారికి చేసుకున్నంత మహదేవ! అన్నారు ఆ వెర్రి బ్రాహ్మడు తెలుగు తిండంటే

ప్రాణం పెడతాడు. పెళ్లయిన క్రొత్తలో తన భార్యకు తెలియకుండా వచ్చి నాచేత గోంగూర పచ్చడి, వంకాయ మెంతికూర చేయించుకొని తిని వెళ్లేవాడు. కానీ ఎన్నాళ్ళని ? ఇప్పుడు అతడు కూడా వాళ్ళ పంజాబీ తిండికే అలవాటు పడిపోయాడు. ఎంతసేపూ 'మేమైతే అంత నెయ్యి వేసి చేస్తాము—ఇంత రుబ్బి కలిపి వండుతాను' అని గొప్పలేగానీ భర్త కేవి యిష్టమో నేర్చుకు చేసి పెడదామనే చింత లేదాయె ఆమెకు! పైగా 'మద్రాసీ' వంటలన్నీ చవక బారువని అమూల్య అభిప్రాయం వెలుబుచ్చుతూ వుంటుంది.'

'అమ్మా! నాకు టైమయిపోతోంది.' అంటూ సూట్ కేస్ పట్టుకొని తయారయ్యాడు సుధీర్.

'ఆఁ ఆఁ వచ్చే ఇదిగో ఈ డబ్బాలో ఇడ్లీలు,చట్నీ వేశాను. ఇందులో రవ్వలడ్డూలు పెట్టేను.' అంటూ అందించింది.

'మమ్మీ! ఏంటివన్నీ? నేనేం చిన్నపిల్లడినా, తోవంతా తింటూ కూర్చుందికి ? ఆకలేస్తే ఏ స్టేషన్లోనో కొనుక్కుంటాలెద్దూ'' అంటూ డబ్బాలని టేబులుమీద పెట్టేశాడు.

'అయ్యోరామా నేను ప్రొద్దుట నుండీ గుండా పిండీ అయి చేస్తే పట్టికెళ్లకుండా వెళ్లిపోతావా' అంది కోపం, బాధ మేళవిస్తూ.

'సరేలే. తే' అంటూ వాటిని ఎయిర్ బేగ్‌లో వేసుకొని తల్లికి నమస్కరించి సాగిపోయాడు.

*   *   *

సుధీర్‌కి ఉద్యోగం దొరికి ఆరునెల్లయింది. దసరా పండుగకి సెలవు తీసుకొని వస్తానని రాశాడు. వచ్చినప్పుడు అతడి వుద్దేశం తెలుసుకొని ముహూర్తం పెట్టించమని, తమ్ముడికి రాయాలని సుశీల అభిప్రాయం. ఆమె తమ్ముడి కూతురు సుభద్రను సుధీర్‌కి చేసుకోవాలని ఆమె కోరిక. కాని సుధీర్ పట్నంలో పెరగటంవల్లా... మేనరికాలంటేఅయిష్టతవల్లా మనసులో ఆపిల్లంటే అట్టే యిష్టం పెంచుకోలేదు. ఎవరికివారు సమయం వచ్చినప్పుడు చెప్పవచ్చులెమ్మని ఆ విషయం ప్రస్తావించలేదు.

పండగకు నాలుగు రోజులు ముందుగానే వచ్చేడు సుధీర్. అతడి రాక ముందే తెలిసిన దానిలా అతడు దిగిన అరగంటకే వచ్చి వాలింది రేష్మా. తెల్లగా మిసమిసలాడుతూ స్లీవ్‌లెస్ బ్లౌజ్‌లో బాబ్డ్ హెయిర్‌తో అచ్చు తల్లి పోలికలోనే సుష్మాకి చెల్లిలా వుంటుంది రేష్మా.

'అరె... ఆగయక్యా... మేరీ చిట్టీ మిలీ క్యా సుధీర్...' అంది వస్తూనే.


సుశీల మనసులో త్రుళ్లి పడింది. 'ఈపిల్ల వీడికి వుత్తరమెందుకు రాసింది ?!' అని ఆమె మనసులోనే బాధపడింది. 'ఆ... చిన్నప్పటి నుంచీ కలిసి ఆడీపాడీ పెరిగేరు. ఇంతలోనే ఏమయ్యింది?' అని సమర్థించుకొంది మళ్లీ. 'అంతే అయి వుంటుంది. అయినా యీ కాలంలో యిలాంటివి మామూలే.' అని సర్ది చెప్పుకొంది. అయినా ఆమె తల్లి మనసు వారిని గమనించడం మానలేదు. ఇదివరకటిలా చూడలేక పోతోంది వారి చనువును. 'అప్పుడంటే చిన్న పిల్లలు. ఇప్పుడు యుక్తవయస్సు వచ్చి కూడా హద్దు లేకుండా ఏమిటి చనువు? 'అని విసుక్కుంది తనలో తానే. చటుక్కున సుష్మ... శర్మల వివాహం గుర్తుకొచ్చింది ఆమెకు.

'కొంపతీసి వీడు కూడా ఆ శర్మ లాగే మోజులోపడి...ఛీఛీ వాడలాంటి వాడు కాదు. ఏమో ఎవరు చెప్పగలరు ? వీడికి అల్ట్రా మోడరన్ అమ్మాయిలన్నా, ఇప్పటి కల్చరన్నా తగని మోజు. రేపు 'అమ్మా, నేను రేష్మానే పెళ్లాడుతాను' అని వాడంటే తనేం చెయ్యగలదు ? పూర్వం వాళ్లలా నూతిలో దూకుతాను, ఉరిపోసుకుంటాను అంటే లొంగే ఘటాలు కారిప్పటి పిల్లలు.

పైగా అభ్యంతర పరచడానికి తనకేసిగ్గు! 'అంత సంకుచితురాలా మిసెస్ రాఘవ' అని నలుగురూ నవ్వరూ ? ఇంత పెద్ద స్టేటస్‌లో వుండి సొసైటీ లేడీగా చెలామణి అవుతూ కొడుకు పెళ్ళికి తగువెలా పెట్టుకుంటుంది తను 'పిర్లీ' గా! కులాంతర మతాంతర వివాహాలకు తను విరోధి అని కాదుగాని వాటిని అర్థం చేసుకొని సదవగాహనతో ఒకరి అలవాట్లనూ, సాంప్రదాయాలనూ మరొకరు గౌరవించి నప్పుడే వాటి సార్థకృత ! లేకుంటే ప్రతిదానికీ ఒకరినొకరు కించపరుచుకొంటూ తమ ఆధిక్యతనే నిలుపుకోవాలని ఆరాటంతో యిల్లుని నరకంగా చేసుకొనేవారు ఎందరు లేరు ? ''రేష్మ తల్లి పోలిక ! ఎంతసేపూ ఆడంబరం తప్ప ఆలనా పాలనా తెలియదు. రేపు సుధీర్, అతని సంతానం సుఖపడతారా ఈమెతో!'' సుశీల మనసంతా గందరగోళమైపోయింది.

ఆమె మనసు గతాన్ని తవ్వుతోంది. 'సుష్మ కాపురానికొచ్చినప్పుడు ఒకేక్వార్టర్స్‌లో వుండే తాము తరచు కలుసుకొనేవారు. శర్మ కూడా తన భార్యకు తెలుగు నేర్పమనీ, తెలుగు వంటలు చెప్పమనీ అనేవాడు. సంతోషంతో ఒప్పుకొంది సుశీల. కానీ రాను రాను సుష్మాకి సుశీలకు స్వభావాల వైరుధ్యం వల్ల ఆత్మీయత పెరగలేదు ఇద్దరి మధ్యా. ప్రతిదానికీ సుష్మ గొప్పలు చూస్తే ఒళ్లు మండేది సుశీలకు. ''మా పంజాబ్‌లో యిలా తినరు. మా వాళ్ళు మీరు కట్టే చీరలని 'ధోతీ' అంటారు. చాలా ఖరీదయిన వాటినే మేం 'సాడీ' అంటాము. మీరు కట్టే చీరలని మా 'దేశం'లో దాసీలు కూడా కట్టుకోరు!''

''మీ శర్మాభాయీతో నేను పెళ్ళయిన



దీర్ఘవ్యాధులకు ఉత్తమ వైద్యం!



దురభ్యాసములకులోనై
దాంపత్యసౌఖ్యంపొంద
లేనివారు,హెర్నియా.
దర్మవ్యాధులకు పోస్టు
ద్వారావరిబీజము(బుడ్డ).
మూత్రవ్యాధులు,
ఇస్నోఫీలియా, దమ్ము.
ఉబ్బసమునకు ఆపరేషన్‌లేకుండ రండి.

డా॥ దేవర,
5 । బ్రాడిపేట, గుంటూరు-2
బ్రాంచి: వెల్లాల రోడ్, మద్రాసు-17.
మార్లపిగుడివద్ద, తెనాలి




సినిమాతారలు

శ్రీదేవి,సుజాత,జయసుధ, జయప్రద
ల ఫొటోలసెట్టు 5రూ. ఏ యన్నార్,
ఎన్టీ ఆర్,శోభన్‌బాబు,కృష్ణ, కృష్ణంరాజు
ల ఫొటోలసెట్టు 6 రూ. నాటిగాయకుడు
ఘంటసాల, నేటిగాయకుడు S.P.బాల
సుబ్రహ్మణ్యం ఫొటోలసెట్టు 4 రూ.
సినీతారల అడ్రసుల పుస్తకం 2 రూ
ఈ క్రిందిఅడ్రసుకు ఎం.ఓ. చేసిన
వారికి పంపబడును.

వై.కె.మూర్తి,
...వీధి - విజయవాడ.2.






బైద్యనాథ్
చ్యవన్‌ప్రాశ్
స్పెషల్

● శరీర కండరములను బలపరుచును. శక్తివంతముగా చేయును.
● శరీరమునకు శక్తిని పసాధించి రోగ క్షమతను కలుగచేసి, పునరుజ్జీవనము కలుగ చేయును.
● దగ్గు, జలుబు మొదలగు శ్వాసకోశ వ్యాధులనుండి కాపాడును.
● పొండు, మరియు కాల్షియం తగ్గుదలలో అత్యంత పయోజనకారిగా నుండును.
● సహజమైన వనమూలికలచే తయారు చేయబడి నందున సులభముగా జీర్ణమగును.




కుటుంబాని కంతటికి
ఉత్తమమైన ఆయుర్వేద టానిక్

INTERMARK/GHS/13T


# పొగమంచు

కొత్తలో వాళ్ల ఊరు వెళ్లేను. అక్క
ప్రొద్దుటే వాళ్ళ ఆంటీ నాకు బెడ్‌కాఫీపట
కొస్తే ఆవిడను నేను 'దాసీ'దనుకొన్నాన
నిజం. మీరు నమ్మరు గానీ ఆ ఊళ్లో ఆయ
బంధువులందరూ చాలా మోటుగా అసహ్యం
వుంటారు.''ఇలా సాగేది ఆమె ధోరణి. శర
ఎదురుగుండానే ఆమె అతని బంధువుల
చులకనగా మాట్లాడుతున్నా నవ్వుతు
భరించే అతడినిచూసి 'ఎంతసహనం ఈమా
వుడికి ?' అనుకొనేది తను.

రేప్పొద్దున్నసుధీర్ కూడా అలాగే...రేష
మాటలనుభరిస్తూ సమర్థిస్తూ...ఛఛతలుచ
కుంటేనే అవమానంగావుంది. వాడు ఆమెత
పర్దుకుపోగలడా? ఆమె వీడిదారి కొస్తుందా
అనునిత్యం ఘర్షణపడే సంసారాల్లో సాంప్ర
దాయాన్ననుసరించి పెద్దలు చేసిన వివాహ
లెన్నో వున్నాయి. కానీ చూస్తూ చూస్తూ
సుష్మ భావాలు తెలిసిన తను మాట్లాడ
కుండా ఎలా వూరుకోగలదు? అలా అ
ఏమైనా చెప్తే 'ఇంత చదువుకొన్న మనిషి
నన్ను అర్థం చేసుకోలేదు.' అని సుధీర
బాధపడతాడు. తన నోటితో చెప్పకుండా
వాడు తెలుసుకొనేలా చెయ్యాలి. దాని
ఒక్కటే మార్గం. పెళ్లయ్యాక కంటే
పెళ్లికి ముందే వారిద్దరూ ఒకరి అభిప్రా
యాలను మరొకరు గౌరవించగలరో లేద
తెలుసుకోవాలి. మన సాంప్రదాయాలనూ
సంస్కృతినీ అర్థం చేసుకొనే మంచిమనసు
రేష్మకుంటే అదృష్టమే. లేదూ...అమెపై
పిచ్చి వ్యామోహముండి ఆమెతో సర్దుకు
పోగల ప్రేమ సుధీర్‌కున్నా తనకు ఫరవా
లేదు. కానీ అనునిత్యం ఘర్షణతో... వివాద
లతో, మనస్పర్థలతో కాపురం చేసేకంటే
నరకం వేరొకటి వుండదు. ఈ పట్నంలో
నలుగురి మధ్యనా రేష్మ భావాలు అర్థం
చేసుకోవడం కష్టం. నోటితో చెప్పేవాకా
అందరూ సంస్కర్తలే... తమదాకా వస్తే
గానీ తెలియదు. వచ్చి రెండు రోజులైంది.
ఇద్దరూ ఒకరిని విడిచి ఒకరు వుండటం
లేదు. సినిమాలకనీ, పిక్నిక్‌లకనీ రోజంతా
తిరుగుతున్నారు. వారిది హద్దుమీరని స్నేహ
మని తనకు తెలుసు. కానీ కీడెంచి మేలెంచ
మన్నారు. వాళ్లిప్పుడు పొగమంచులో
వున్నారు. తామున్న పరిస్థితిలో ఎదుట

వున్నది అర్థం కాదు. మరొకరు చెప్తే తెలుసుకోరు. అందుకే వాడి నోటంట 'ఆ పిల్లనే పెళ్లాడుతా'ననే నిర్ణయం వినకముందే స్వంత వూరయిన తోటపల్లి పంపించాలి. అక్కడి నుంచి తిరిగి వచ్చాక వారిద్దరూ యిప్పట్లాగే వుంటే చూడొచ్చు' అని నిశ్చయానికొచ్చింది సుశీల.

'ఒరేయ్ సుధీర్' మీ అమ్మమ్మ నిన్ను చూడాలని కలవరిస్తోంది. చూసి రెండేళ్ళ య్యింది కదా! పోనీ ఈ ఏడు పండుగకి అక్కడికే పంపిస్తానులే అని రాశాను వాళ్ళకి. నువ్వు ఒక్కసారి వెళ్లి నాలుగురోజులక్కడ గడిపిరా. సుభద్ర కూడా నిన్ను చూడ్డానికి ఉబలాట పడుతోందిట' అంది నాందిగా.

'అబ్బా! ఆ పల్లెటూర్లో బోర్ మమ్మీ.' అన్నాడు విసుగ్గా.

'అలాకాదు, రేష్మ కూడా మన ఊళ్ళు చూడాలని సరదాపడుతోంది. ఆ మెనూ నీ వెంట తీసికెళ్లి చూపించి తీసుకురా' అంది.

'రేష్మను తోడుగా తీసుకెళ్ల'మని తల్లి అనగానే ఎగిరి గంతేశాడు సుధీర్. సంతోషంగా 'సరే' అన్నాడు.

'ఒరే! నేను మీ అమ్మమ్మకు ఉత్తరం రాసిస్తాను పట్టుకెళ్లు. అన్నట్టు చూడు, మీ మామయ్య పెళ్లి మాటేమైనా ఎత్తితే నువ్వు తొందరపడి ఏ నిర్ణయం చెప్పకు. ఇక్కడికొచ్చాక ఆలోచించుకొని నాకు చెప్పు. ఆ తరువాత విషయం నేనుచూసుకుంటాను. సుభద్ర ఇప్పుడు బాగాపెరిగింది. ప్రైవేటుగా డిగ్రీ కూడా చదువుతోంది. నువ్వు చూసిరా అంతే' అంది.

ఆమె, సుధీర్‌ని తన నిర్ణయం చెప్పిరావా అని బలవంతం చెయ్యకపోవడం వల్ల చాలా సంతోషించాడు. తిరిగి రాగానే తనే రేష్మ మీద తన కున్న మక్కువ గురించి నెమ్మదిగా తల్లి చెవిన వెయ్యవచ్చని నిర్ణయించుకున్నాడు.

చాలా సంతోషంగా బయలుదేరి వెళ్లేరు రేష్మ, సుధీర్. తోవలో తన చిన్నతనం పల్లెటూర్లో ఎలా గడిచినదీ, అమ్మమ్మ మావయ్యలు, తనవెంత గారాబం చేసేది, తోటల్లో ఆటలూ, కాలవల్లో ఈతలూ అన్నీ గుర్తుచేసుకుంటూ రేష్మకి చెప్పేడు సుధీర్. రేష్మ చాలా ఉత్సాహంగా వింది. మధ్యమధ్య సుభద్రను గూర్చి చెప్పినప్పుడు మాత్రం ఆమె చూపుల్లో కోపం తొంగిచూసేది.

# త్వరలో

# రాగబంధితులు

## సీరియల్

అది చూసి నవ్వుకునేవాడు సుధీర్. ''ఇప్పటి నుండే అంత అసూయా? అయినా ఆడ వారికి అసూయే అందం!' అనుకొనేవాడు జాలిగా.

*　　*　　*

వెళ్లిన వారం రోజులకే తిరిగి వచ్చారు యిద్దరూ. పైకి చాలా సంతోషంగా వున్నట్టు కనిపిస్తున్నా, లోలోపల యిద్దరూ దేనికో మధనపడుతున్నట్లు గ్రహించింది సుశీల.

వచ్చి రెండు మూడు రోజులైనా యిద్దరూ బైటపడలేదు. ఆఖరికి ఉండ పట్టక సుశీల ఒకనాడు అడిగేసింది ...

'ఏంరా సుధీర్... అంతా బాగా జరిగిందా మీ ప్రయాణం? పదిరోజులుంటామని వెళ్లి వారానికే వచ్చేశారేం? బోరుకొట్టి పోయిందా నీకూ... రేష్మకీ?' అంది.

'ఆ... బోరేంలేదు. కొబ్బరి బోండాలు తాగి, పనసతొనలూ, పూతరేకులూ తినితిని, యింకా అమ్మమ్మ రోజుకో పిండివంట చొప్పున చేసి పెడుతూ వుంటే వారానికే ఒళ్ళు కొవ్వెక్కి పోయింది...! ఇంకా వుంటే మెడపట్టి గెంటే పరిస్థితి వస్తుందని వచ్చేశాను' అన్నాడు నవ్వుతూనే. కానీ అతని స్వరంలో ఏదో అపశృతి తోచింది సుశీలకు.

'కొవ్వెక్కడ మేమిట్రా? వారానికే చిక్కిపోయి వస్తేనూ! అది సరేగానీ మెడపట్టి గెంటడమంటా వేమిటీ? ఆడపిల్లని వెంటేసుకొని వెళ్లేవని అమ్మమ్మా, మామయ్యా ఏమైనా అన్నారా? నేను రాశానే... స్నేహితుల అమ్మాయనీ... పల్లెటూరు చూడ్డానికి సరదాపడుతూ వుంటే పంపేననీ...?'

'నువ్వురాశావు సరే ... వాళ్ళు నెత్తిమీద పెట్టుకొని దేవతలాచూసేరు ఆవిడని...కాని ఎంత హిందీ రానివాళ్ళకైనా ఆవిడ విసుగూ కోపం అర్థం కావూ? పైగా సుభద్రఏమైనా పనిపిల్ల అనుకుందా ఈవిడ అడుగులకి మడుగు లొత్తడానికి?' అన్నాడు విసుగ్గా.

రేష్మని 'ఆవిడ' అంటూ సంబోధించడం చాలా విచిత్రంగా తోచింది సుశీలకు. అక్కడి పరిస్థితి కొంచెం అర్థమయినట్టే తోచింది.

"అది పల్లెటూరి పిల్ల. నిన్నూ, రేష్మని ఏమైనా అందా? దానికేమీ తెలియదురా, అదుట్టి అమాయకురాలు— నిన్నూ, ఆ అమ్మాయినీ అవమానించినట్లు ఏమీ అనలేదు కదా!"

"సుభద్రేమీ అమాయకురాలు కాదులే.



మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
విరేపనముతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!

తెలుగు పుస్తకములు
దైవ ఆరాధనలు ........ రు.15
వివిధ సాధన రహస్యాలు ........ రు.10
మంచిమంచి హాస్యకథలు ........ రు. 9
దాంపత్య రహస్యాలు ........ రు.10
కామ సూత్రాలు ........ రు.10
ప్రకృతివైద్యము (అన్నిరోగములకు) రు.16
గర్భ నిరోధ మార్గాలు (బొమ్మలతో) రు.10
స్వప్నవివరాలు (గూఢ అర్థాలతో) రు. 9
సంపాదన మార్గాలు (చిన్న పరిశ్రమలు) రు.10
500 రోగములు నివారణకు మందులు ... రు.30
4 పుస్తకములకు పోస్టేజి ఉచితం
అడ్వాన్సు రు. 2.00 పంపిన వారికి VPP పంపబడును.
ఉషా బుక్ సెంటర్
గాంధీనగరం, తాడేపల్లిగూడెం-1 A.P

ప్రతి బుధవారం
ఆంధ్రపత్రిక దినపత్రికలో
"విఫణి వీధి"
ప్రకటనల కాలమ్‌లో మీ వ్యాపార ప్రకటనలివ్వండి. కాలమ్ సెం.మీ. రు. 4 మాత్రమే.
వివరాలకు :
అడ్వర్టయిజుమెంటు మానేజరు,
ఆంధ్రపత్రిక, విజయవాడ-3.

# పొగమంచు

ఇంత సోషల్ బిహేవియర్ నేర్చిన ఈవిడే ఆమెను చూసి ఈర్ష్యపడటంగానీ, పాపం! సుభద్ర తన నెక్కడ పల్లెటూరి మొద్దను కుంటుందోనని మాకు పిక్నిక్‌లు ఎరేంజ్ చేసీ, ఊరంతా తిప్పీ, బోరు కొట్టకుండా కంపెనీ ఇచ్చి, అతి చెలాకీగా అన్నీ అమర్చి పెడితే ... దసరా పండుగల్లో వచ్చే గంగిరెద్దులా వుందట సుభద్ర!" కాస్త ఆగి నవ్వేడు సుధీర్. అతని కళ్లల్లో ఎరుపు తొంగి చూసింది. సుశీల ఏమీ మాట్లాడకుండా వింటోంది.

'పండుగ కదా అని పట్టుపరికిణీ వేసుకొని, లోలకులూ నెక్లెసూ పెట్టుకుంది. అత్తయ్యేమో పువ్వులజడ కుట్టింది. అమ్మమ్మకి దండం పెట్టడానికి వస్తూ వుంటే, నేను చూసి పల్లెపడుచు అందం చూసి సంబరపడుతుందని 'రేష్మా! చూసేవా మా మరదలి పల్లె సింగారం' అన్నాను. చటుక్కున మొహం అటుతిప్పుకొని ఫకాలున నవ్వుతూ, 'ఆఁ ఆఁ ప్రొద్దుట వచ్చిన గంగిరెద్దులా వుంది' అంది మొహం ముందే. ఏంత హిందీ రానిదైనా చదువుకున్న పిల్ల కాపాటి అర్థం కాదూ? కళ్లనీళ్లతో గదిలో కెళ్లిపోయి, అన్నీ తీసేసింది పాపం, అత్తయ్య ఏంత వారిస్తున్నా వినకుండా. మన అమ్మమ్మ కంటే వాళ్ల 'కుక్' మంచి చీరలుకడుతుందట. మామయ్య కంటే వాళ్ల కారు డ్రైవరు శుభ్రంగా వుంటాడుట! అమ్మమ్మగారి ఇల్లు కంటే వాళ్ల సర్వెంట్ క్వార్టరు విశాలంగా వుంటుందట...' అలా అలా ఒక్కొక్క విషయం బైట పెట్టేడు నెమ్మదిగా.

'తగలవలసిన చోటే తగిలింది వాడికి. వాళ్ళ అమ్మమ్మ అన్నా, మామయ్య అన్నా తగని అభిమానం! గౌరవం వాడికి. సుభద్ర అన్నా లోలోపల యిష్టమే. వాళ్లనిపన్నెత్తు మాటంటే సహించడు. ఇంత జరిగినా ఇంకా రేష్మమీద వాడి అభిప్రాయం మార్చుకొనక పోతే వాడి ఖర్మ!' అనుకుంది సుశీలమనసులో.

"సరేలే. మన ప్రాంతం చూస్తానందికదా అని నీతో పంపేను. ఆ పిల్ల ఏమంటే మాత్రం... మన ఆచారాలూ, వ్యవహారాలూ మారిపోవు. అభిమానాలూ, ఆత్మీయతలూ మాసిపోవు" అంటూ అక్కడి నుంచి తప్పుకుంది.

అక్కడితో మరి ఆ విషయం ప్రస్తావించడం మానుకుంది. సుధీర్ తిరిగి ప్రయాణమై వెళ్లిపోయాడు.

వెళ్లిన రెండు నెలలకు రేష్మతో—

'బేటీ... సుధీర్ దగ్గర నుంచి ఒక్క లెటర్ కూడా రాలేదు. నీకేమైనా రాశాడా?' అంది సుశీల.

'లేదాంటీ... పల్లెటూరు వెళ్లి వచ్చాక మీ అబ్బాయికూడా పల్లెటూరి బడుద్దాయిగా తయారయ్యాడు... నాకూ రాయలేదు.' అంది నవ్వుతూ.

'ఒక్క ప్రయాణంలోనే మీరిద్దరూ వేరయిపోయారు. ఇంక జీవితమంతా కలిసెలా ప్రయాణించగలరు?' అనుకుంది సుశీల. వెంటనే సుధీర్‌కొక జాబు రాసింది— 'మీ మామయ్య తొందర పడుతున్నాడు...వచ్చే శ్రావణంలో ముహూర్తాలు వున్నాయని రాశేడు... సుభద్ర గురించి నువ్వేమని నిశ్చయించుకున్నావు? నీ వుద్దేశం వ్రాయి. అన్నట్టు రేష్మ నువ్వు 'లెటర్సు' రాయడం లేదని నిన్ను 'పల్లెటూరి బడుద్దాయి' అని కోప్పడుతోంది వ్రాయి" అంటూ వ్రాసింది.

వెంటనే సుధీర్ దగ్గర నుండి జవాబు వచ్చింది—

"మీ యిష్టప్రకారమే లగ్నాలు పెట్టండి. ముందుగారాస్తే సెలవుకు ఎప్లైచేస్తాను.

పల్లెటూరి బడుద్దాయి పెళ్లికి ... మళ్లీ పల్లెనూ, గంగిరెద్దునూ చూడాలనుకుంటే రేష్మని తప్పక తీసుకెళతామని చెప్పు."

సుశీల తృప్తిగా నిట్టూర్చింది.

## అన్యాయం

అన్యాయం—అక్రమం
చూపిస్తోంటే పరాక్రమం
చెలరేగుతున్న మంటలు తప్ప
కనపడదు అంటించే హస్తం.
నిర్విరామంగా సాగుతున్న దోపిడీలో
ఎందరో మహానుభావులు పోటీదార్లు
పారిపోవడానికి ఎన్నో దారులు
పట్టుకోవలసినవాళ్లు కూడా వాటాదార్లు.

— వంగల రంగాచారి